సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం 23 మార్చి 2024
పేజీలు : 8

## పెద్ద చెరువులో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 22): పెద్ద చెరువులో అక్రమంగా కబ్జా చేసి నిర్మాణ పనులు చేపట్టడంతో ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులు పర్యటించి అక్రమ నిర్మాణాలను జెసిబి సాయంతో శుక్రవారం కూల్చివేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు అధికారులు తెలిపిన ప్రకారం ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో ఇబ్రహీంపట్నం ఖాల్సా సర్వేనెంబర్ 1139 లో సిక్కం పట్టా భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి అక్రమంగా కబ్జా చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కబ్జాపై విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు సమీపంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఇ రాజ్యలక్ష్మి, ఆర్ఐ వుష్పలత , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ నిర్లక్ష్యం...

# విద్యార్థి బలి



- మంచినీళ్లు తీసుకురమ్మని మైనర్ విద్యార్థికి బైక్ ఇచ్చిన ఉపాధ్యాయుడు
- అదుపుతప్పి ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం
- తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ విద్యార్థి మృతి
- ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలంటూ తల్లిదండ్రుల ఆందోళన

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి22): మైనర్ విద్యార్థికి బైక్ ఇచ్చి ప్రాణం పోయేలా చేశాడు ఓ టీచర్. మంచినీళ్ల కోసం వెళ్లి ద్విచక్ర వాహనంతో ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన విద్యార్థులు. ఈ సంఘటనలో ఓ విద్యార్థికి ప్రక్కటేముకులతోపాటు కాలు విరిగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి బస్సులో ఉన్న ప్రయాణికులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... నవాబుపేట మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు కార్తీక్, వేణులు రోజు మాదిరిగానే ఆర్కతల గ్రామం నుండి నవాబు పేటలో మిగతా 2లో



## ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

- టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి22): గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులలో కూలీల సంఖ్యను పెంచుతూ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలి పారు. గ్రామ పంచాయతి పనులలో లేబర్ సమీకరణ చేస్తూ పద్ధతి ప్రకారం పనులు చేపడితే అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చని అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సిసి రోడ్లకు సంబంధించి, లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉన్న గ్రామాలలో ఎన్ఆర్ఇజి ఎస్ పనులు మానిటరింగ్ చేసే ఒక వ్యక్తి ని ప్రతి హ్యాబిటేషన్ కు ఏర్పాటు చేసి పనులు చేయించాలన్నారు. లేబర్ తక్కువ ఉన్న గ్రామాలపై దృష్టి పెట్టి గ్రూప్ ఏర్పాటు చేసి లేబర్ సమావేశాలు నిర్వహించి అంచనా ప్రకారం ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి 100 శాతం పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల చివరి వరకు పూర్తి అయిన వాటికీ ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్సులో డిఆర్‌డిఏ శ్రీనివాసులు,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,ఎపిఓలు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

# విజయవంతం చేయాలి

**మండల పార్టీ అధ్యక్షులు జయేందర్, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి**

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 22): మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. మిగతా 2లో



## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- లోక్‌సభ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ని గెలిపిద్దాం
- షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 22 ) : గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి గ్రామానికి చెందిన చెరుకుపల్లి సురేష్ గ్రామస్తుల దాహార్తి తీర్చడం కోసం ఫిల్టర్ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ లోక్‌సభ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి లు మాట్లాడుతూ... దేశ అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యం సాధ్యం అవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధికి మౌళిక వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలి పారు. రాబోయే ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి అధిక మేజారిటితో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. అదేవిదంగా గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సమావేశానికి చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, మాజీ సర్పంచ్ తాండ్ర దేవేందర్, డైరెక్టర్లు పొట్టి ఆనంద్, సామ ప్రకాష్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,నాయకులు పర్వతాలు యాదవ్, సామయ్య దర్శన్ రెడ్డి, యూత్ నాయకులు తాళ్ళ కార్తిక్, బొక్క దీక్షత్‌రెడ్డి, గొర్రెంకల రామకృష్ణ, బర్కం యాదయ్య, లక్ష్మణ్ చారీ, దేశం కృష్ణా రెడ్డి, ఎగ్గిడి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ వార్డు కార్పొరేటర్ తలారి పద్మావతి పాండు సోదరుడి కుమారుడి తలారి ధరమ్ కుమార్, హర్షిత్ వివాహం శుక్రవారం కేకే కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. నూతన వ ధూవరులను రాజకీయ నాయకులు కార్పొరేషన్ ప్రజలు ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించండి : రాయ బండి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : యుక్త వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరి కొయ్యలు ముద్దాడిన విప్లవకా రులు షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్,వర్ధంతి వేడుకలను ఈనెల 23న తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య చౌరస్తా కొత్తపేటలో నిర్వహిస్తున్నామని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగాచారి రాష్ట్ర నాయకులు ఎస్.వి రాములు, కొప్పు యాదయ్య రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో సంయుక్తంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పాండురంగ చారి మాట్లాడుతూ వర్కర్స్ పార్టీ బాధ్యులు మరియు ప్రతి ఒక్కరూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేడుకలు, సమావేశాలు, సభలు,నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ సిద్ధాంతాల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలని పాండురంగ చారి కోరారు.

## తెలంగాణలో కట్టిన నిర్మాణాలు అద్వితీయం

హైదరాబాద్, మేజర్ న్యూస్: శౌర్యం, త్యాగానికి నివాళిగా, ప్రపంచంలోనే అతిపెద్ద అతుకులు లేని ఉక్కు నిర్మాణం అయిన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాన్ని హైదరాబాద్ ఆవిష్కరించింది. మట్టి దీపం ఆకారంలో ఉండే ఈ నిర్మాణ అద్భుతం 2,88,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అమరుల జ్ఞాపకంగా, వారికి నివాళిగా నిలుస్తుంది . వినూత్న డిజైన్, నిర్మాణ సాంకేతికతలకు నిదర్శనం అయిన ఈ మార్గదర్శక నిర్మాణం గురించి సోమవారం, మార్చి 25న రాత్ర 8 గంటలకు కేవలం హిస్టరీ టీవీ 1 8 లో మాత్రమే ప్రసారం కానున్న ఓఎమ్జి! యే మేరా ఇండియా ఏడవ ఎపిసోడ్‌లో తెలుసుకోండి. ఒక కొత్త ఒరవడిని సృ ష్టిస్తూ తన పదో సీజన్ కి చేరుకున్న ఈ ఫ్యాక్చువల్ ఎంటర్ టైన్మెంట్ షో ప్రతి సోమవారం రాత్ర 8 గంటలకు ప్రసారమవుతుంది. తమ అసమానమైన ప్రతిభతో, వింత వింత అభిరుచులతో, సమాజాన్ని ప్రభావితం చేస్తూ, సాంకేతిక అద్భుతాలను సృష్టిస్తున్న అబ్బురపరిచే, ఆహా అనిపించే వ్యక్తుల కథలను వీక్షకులకు అందిస్తూ తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటోంది. తమ రాష్ట్ర హీరోలను స్మరించుకోవడంలో ఆ రాష్ట్రం ప్రదర్శించిన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం ఈ సోమవారం రాత్ర 8 గంటలకు ఓఎమ్జి యే మేరా ఇండియా!లో.హైదరాబాద్ నగరంలో నిర్మించిన ఈ ఇంజినీరింగ్ అద్భుతాన్ని చూసి గర్వపడండి. ఇదే కాదు, ప్రపంచ రికార్డు బద్దలు కొట్టేందుకు కనీవినీ ఎరగని ఎత్తులను అధిరోహించిన ముంబయికి చెందిన గోవిందా కథతో పాటు, ఇలా దేశవ్యాపితంగా ప్రేరణ పంచే మరెందరో వ్యక్తుల కథలను తెలుసుకోండి!ఓఎమ్జి యే మేరా ఇండియా' ప్రతీ సోమవారం రాత్ర 8 గంటలకు. కేవలం హిస్టరీ టీవీ 18 లో!

### అవినీతిపరులను జైలుకు పంపడం కేవలం నరేంద్ర మోడీకే సాధ్యం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్**

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఢిల్లీ ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాలే కొనసాగుతారని విద్యాశాఖ మంత్రి, ఆఫ్ సీనియర్ నేత అతిశి వ్యాఖ్యలపై బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్ మండిపడ్డారు.

## టీచర్ నిర్లక్ష్యం...విద్యార్థి బలి

**మొదటిపేజీ తరువాయి...** ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఉదయం పాఠశాలకు వచ్చారు. పాఠశాలలో మంచినీరు లేకపోవడంతో ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డి తన (టిఎస్ 34 1296) ద్విచక్ర వాహనం ఇచ్చి మంచినీరు తీసుకురమ్మని పంపించడంతో ఆ విద్యార్థులు మోడల్ స్కూల్ వెళ్లే దారిలో వెళ్లి పులు మామిడి నుండి వికారాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టారు. దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న కార్తీక్ అనే మైనర్ విద్యార్థికి తీవ్రగాయలయ్యాయి. వెన్నకలే వచ్చిన ఆటోలో కండక్టర్ లక్ష్మి, డ్రైవర్ డిఏరెడ్డిలు మానవత్వంతో ఎక్కించి వికారాబాద్ ఆసుపత్రికి పంపించారు.వికారాబాద్ పట్టణంలోని ఈషా ఆసుపత్రిలో వైద్యులు అన్ని రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరం కార్తీక్ ప్రక్కటేముకులతోపాటు కాలు విరిగి ప్రాణపాయ స్థితిలో ఉన్నాడని తెలిపి మెరుగైన చికిత్స కోసం నగరంలోని సిటిజన్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వైద్య పరీక్షల చేసి కార్తీక్ మృతి చెందాడని నిర్ధారించారు. బాలుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ భరత్ భూషణ్ తెలిపారు.

★విద్యార్థి మృతికి కారణమైన ఉపాధ్యాయున్ని కఠినంగా శిక్షించాలి...

మైనర్ విద్యార్థికి తమ ద్విచక్ర వాహనాన్ని ఇచ్చి ప్రాణం పోయేందుకు కారకుడైన ఉపాధ్యాయుని కఠినంగా శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చదువుకోవడానికి పాఠశాలకు మేం పంపిస్తే పంతులు చదువు చెప్పకుండా బడిలో పనులు చేయించడం ఎంతవరకు కరెక్ట్ అని విమర్శలు చేస్తున్నారు.విద్యార్థి మృతి చెందడానికి కారకుడైన ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 22): గుర్తు తె లియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కందుకూరు పోలీస్టేష్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు ఎస్‌హెచ్‌ఓలో విధులు నిర్వహించే పోలీస్ కానిస్టేబుల్స్ కె. మహేష్ , ఎన్.సిద్దార్థలు ఈ నెల 13 వ తేదిన పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో అందాజ మధ్యాహ్నం 3:30 గంటలకు శ్రీశైలం జాతీయ రహదారి కొత్తగూడ గేట్ సమీపంలో అపస్మారక స్థితిలో పడిపోయిన తెలియగానే అక్కడకు వెళ్ళి చూడగా అపస్మారక స్థితిలో ఉన్న సుమారు 65-70 సంవత్సరాలు వయస్సు ఉన్నట్లు, అతను యాచకుడు వలె ఉండి అనారోగ్యంతో పడిపోయినట్లు గుర్తించారు. చుట్టపక్కల వారిని అడగగా గత 5 సంవత్సరాలు నుండి చుట్టు ప్రక్కల తిరుగుతూ బిక్షాటన చేసుకుంటూ కొత్తగూడ బస్ స్టాప్‌లోనే ఉండే వాడని తెలియవచ్చిందన్నారు. వెంటనే అతడిని అంబులెన్స్ సహయంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ 17 తేది నాడు అందాజ రాత్రి 9 గంటల సమయంలో చనిపోయినట్లు డ్యూటీ డాక్టర్లు నిర్ధారించి సమాచారం అందించారని తెలిపారు.అట్టి వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడని, కావున చట్టరిత్యా తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎస్.ఐ శ్రవణ్ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 22 )శెట్టిపల్లి గ్రామానికి చెందిన జెల్లా బుడ్డయ్య మృాఎతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచి ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం మృాఎతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యుడైన జెల్లా భాస్కర్ కు రూ .5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ శెట్టిపల్లి గ్రామ ప్రజలకు ఎలాంటి ఆపదలోనైనా ఆదుకునేందుకు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వీరయ్య, అర్జున్ రావు, నర్సింహ్మా, మహేష్, పెద్దయ్య, మల్లయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 22 )ఆమనగల్లు వెంకటగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆమనగల్లులోని వెంకటేశ్వరుని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరై పూజలు చేశారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించే పూజలలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలను తిల కించేందుకు వచ్చే భక్తుల కోసం పలు తినుబండారాల దుకాణాలు, వివిధ రకాల దుకాణాలు వెలిశాయి. చిన్నారులకు ఎంతో ఆటవింపు కలుగుతుంది. ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రధాన అర్చకుడు గూడా కృాఎష్ణమాచార్య, భక్తులు బిక్కు మాండ్ల నర్సింహ, గ్రామ యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పేదింటి ఆడ బిడ్డ పెళ్లికి మాజీ సర్పంచ్ తులం బంగారం అందజేత



ఆమనగల్లు మేజర్ న్యూస్ మార్చి 22 : మండలంలోని శెట్టి పల్లి గ్రామానికి చెందిన యాదమ్మ కొమ్ము విష్ణయ్య దంపతుల కూతురు వివాహానికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం చేయూత అందించారు. విష్ణయ్య యాదమ్మ కూతురు వివాహానికి తులం బంగారం అందజేసి ఆదుకున్నారు. సర్పంచ్ పదవి బాధ్యతలుచేపట్టిన నాటి నుండి ఆడపడుచులకు రూ.10116లు అందజేస్తూ నేటి వరకు 81 మంది ఆడపడుచులకు ఆర్థిక సహాయం చేసినట్లు అయిన వెల్లడించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పని చేయాలంటే పదవి కాదు మంచి మనస్సు ఉంటే చాలు అని ప్రజలకు అండగా ఉంటున్న మా ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం కు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, అర్జున్ రావు, నరసింహ, మహేష్, పెద్దయ్య, మల్లేష్, యాదయ్య పాల్గొన్నారు.

### పట్నం మున్సిపల్ వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం తేదీ ఖరారు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 22): పట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాసం బల నిరూపణ నిరూపించుకోవడానికి వచ్చేనెల 4వ తేదీ ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రకటనలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని 16 మంది కౌన్సిలర్లు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. తక్షణమే స్పందించి ఏప్రిల్ 4వ తేదీన ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ హాజరై బల నిరూపణ చూపించుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# మల్కాజీగిరిలో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి గెలుపు తథ్యం

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 22)ః మల్కాజిగిరి గెలుపు మనదే.. ప్రజలంతా మన దిక్కే ఉన్నరు..అవతలి పార్టీల బూత్ ఏజెంట్ కూడా లేడు.వంద రోజుల కాంగ్రెస్ పాలనల వాళ్ళు సాధించింది ఏం లేదు.. కూల్చడం తప్పా...అంటూ సెటైర్లు విసిరారు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెలే చామకూర మల్లారెడ్డి, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి పరిచయ కార్యక్రమం మేడిపల్లిలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. దేశంలోని తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపిన ఘనతా మాజీ సీఎం కేసీఆర్ అని ఉద్ఘాటించారు. మేడ్చల్ జిల్లా మొత్తంలో బీఆర్ఎస్ తప్ప వేరే పార్టీ లేదని, ఇందుకు గత అసెంబ్లీ ఎన్నికలే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల పాలనలో చేసింది శూన్యమని కూల్చడం తప్ప అంటూ ఎద్దేవా చేశారు. రాగిడిని ఎంపీగా గెలిపించుకుని కేసీఆర్, కేటీఆర్లకు గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని అదే విదంగా గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

**అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.....**

తన జీవితంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని చెబుతూ.. ప్రజాప్రతినిధిగా తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. మల్కాజిగిరి ఎంపీగా తనను గెలిపిస్తె పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కు పెద్ద ఎత్తున నిధులు తెచ్చి మరింత అభివృద్ధి చేసే భాధ్యత తనదని హామీ ఇచ్చారు.

**అనంతరం పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...**

మాజీ సీఎం, మాజీ మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డిల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ఇతోధిక పురోగతి సాధించిదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక సంక్షేమ పథకాలతో ఎలాంటిసమస్యలు లేకుండా ఉన్నారని అన్నారు. మల్కాజిగి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన రాగిడి లక్ష్మా రెడ్డిని గెలిపించుకుంటే మన సమస్యలు డిల్లీలో వినిపించి తీరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కె. సుభాష్ నాయక్.మద్ది యుగందర్ రెడ్డి. పోచయ్య, మదుసూధన్ రెడ్డి, ఎంపల్ల అనంత రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్. నాయకులు బైటింటిఈశ్వర్ రెడ్డి. లేతాకుల రఘుపతి రెడ్డి, బండారి రవీందర్.బండి సతీష్ గౌడ్. చెరుకు పెంటయ్య. ఏనుగు మనోరంజన్ రెడ్డి. బండి శ్రీరాములు, జావీద్ ఖాన్. బీ.ఆర్. ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల. యూత్ అధ్యక్షులు పైళ్లప్రభు, మల్లం వెంకటేష్ గౌడ్. పింగళి జొగిరెడ్డి, శ్యామల నరసింహ, పులగుర్ల జంగారెడ్డి, మహిళలు, యువకులు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



# ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా వీ.ఉషాకిరణ్‌ను నియమించాలి

### ఎన్‌టీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎరుకలి రమేశ్



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 22): తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే నూతనంగా ఏర్పాటు చేసిన ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వాళ్లాయి ఉషాకిరణ్‌ను నియమించాలని కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన ఎన్‌టీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎరుకలి రమేశ్ కోరారు. గత కొన్ని సంవత్సరాఉలగా ఎరుకల జాతికి ఎన్నో సేవలు అందిస్తూ...మంచి విద్యావేత్తగా గుర్తింపు పొందిన వాళ్యాయి ఉషాకిరణ్‌ను నియమిస్తే బాగుంటుం దనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు.

# వైద్య ఖర్చులకు 20వేల ఆర్థిక సహాయం

### మజీద్ పూర్ గ్రామస్తుడు... తుంకి రమేష్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి,22): అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించిన తుంకి రమేష్. శుక్రవారం శామీర్‌పేట మండలం మజీద్ పూర్ గ్రామానికి చెందిన వల్లపు కరుణాకర్ కు రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర అవస్థలు పడుతున్న నేపథ్యంలో నేనున్నానని ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు.బాధితునికి వైద్య ఖర్చుల నిమిత్తం తుంకి రమేష్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భం గా తుంకి రమేష్ మాట్లాడుతూ... చిన్న వయసులో కిడ్నీలు పాడవడంతో వైద్య ఖర్చులకు కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయం తన దృష్టికి రావడంతో తన వంతు సహాయంగా రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు చెప్పారు. ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆదుకొని మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్బ గౌని వీరయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యురాలు కోడూరి నర్మదా తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో

# మొత్తం 37,28,417 మంది ఓటర్లు

● పురుషులు 19,21,756 మంది

● మహిళలు 18,06,134 మంది

● దేశంలోనే అతి పెద్ద నియోజకవర్గం మినీ ఇండియాగా గుర్తింపు ● ఎన్నికల సమయానికి మరింత పెరిగే అవకాశం






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 22)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో 2024 ఫిబ్రవరి 8న, విడుదల చేసిన ఓటర్ల తుది జాబితా ప్రకారం మొత్తం 37, 28,417 మంది ఓటర్లు ఉన్నట్టు వెల్లడైంది. ఇందులో పురుష ఓటర్లు 19,21,756 మంది ఉండగా, స్త్రీ ఓటర్లు 18, 06,134 మంది ఉన్నారు. అలాగే, ఈ నియోజక వర్గంలో 527 మంది ట్రాన్స్ జెండర్లు కూడా ఉన్నారు.

**ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లూ:**

ఈ పార్లమెంట్ నియోజక వర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాలున్నాయి. ఇందులో, మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, ఉప్పల్ లు మేడ్చల్ జిల్లా పరిధిలోనివి కాగా, ఎల్.బి.నగర్ నియోజక వర్గం రంగారెడ్డి జిల్లా పరిధిలోకి, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజక వర్గం హైదరాబాద్ జిల్లా పరిధిలోనిది.

**కుత్బుల్లాపూర్‌లో అత్యధికంగా 7,12,759 మంది ఓటర్లు:**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గంలో అత్యధికంగా 7,12,759 మంది ఓటర్లు నమోదు కాగా, ఇందులో 3,72,639 మంది పురుషులు, 3,39,962 మంది లు ఉన్నారు. అలాగే, ట్రాన్స్ జెండర్స్ 158 మంది ఉన్నారు.

**అత్యల్పంగా కంటోన్మెంట్‌లో 2,52,060 మంది ఓటర్లు:**

కాగా ఈ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజక వర్గంలో అతి తక్కువగా 2,52,060 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,26,145 మంది ఓటర్స్ 1,25,907 మంది ఉన్నారు. ఇందులో యెనిమిది మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు కూడా ఉన్నారు.

**రెండవ స్థానంలో మేడ్చల్ నియోజక వర్గం – ఇందులో 6,58,190 మంది ఓటర్లు:**

ఇక, ఓటర్లు అత్యధిక మంది ఉన్న నియోజకవర్గాలలో మేడ్చల్ అసెంబ్లీ నియోజక వర్గం 6,58,190 మంది ఓటర్లలో రెండవ అతి పెద్ద ఓటర్లున్న నియోజక వర్గంగా నిలిచింది. అదేవిధంగా, 6,00,450 ఓటర్లలో ఎల్.బి.నగర్ మూడవ స్థానంగా, 5,33,544 మంది ఓటర్లలో ఉప్పల్, 4,71,878 ఓటర్లలో నాలుగు, ఐదో స్థానంలో నిలిచాయి.

**నాలుగు నెలల్లో 2 లక్షల మంది ఓటర్ల పెరుగుదల:**

ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో 35,31,446 లక్షల మంది ఓటర్లు ఉండగా గడచిన మూడు నెలల్లో 1,96,971 మంది కొత్తగా పేర్లు నమోదు చేసుకావటంతో మొత్తం ఓటర్ల సంఖ్య 37,28,417 కు చేరుకుంది. కొత్త ఓటర్ల నమోదుకు మరో నెల గడువు (ఏప్రిల్ 17 వరకు ) ఉండటంతో ఈ నియోజక వర్గం ఓటర్ల సంఖ్య దాదాపుగా 38 లక్షల కు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీనితో ఈ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం దేశంలోనే అతి పెద్ద ఓటర్ల సంఖ్య ఉన్న నియోజక వర్గంగా పేరుగాంచనుంది.



# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 22)ః తాండూరు నియోజకవర్గం లోని పాలు శుభకార్యాలలో పాల్గొన్న తాండూరు శాసనసభ్యులు మనోహర్ రెడ్డి నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగదీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, గౌతాపూర్ రామచంద్ర రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, కోతి గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్వామి వారి ఉత్సవాల ఊరేగింపు

## పాల్గొన్న తూళ్ల దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి22): తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీనగర్‌లోని శ్రీఅలివేలు మంగ సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వార్షిక తిరుకళ్యాణ మహోత్సవాలు నాలుగు రోజుల పాటు ఘనంగా జరుగనున్నయి. గురువారం ఉత్సవాల్లో మొదటి రోజు మంఖాల్ గ్రామం నుండి విగ్రహాల ఊరేంగిపుగా శ్రీనగర్ ఫ్యాబ్ సీటిలోని దేవుని గుట్ట పైకి జనసాంద్రతో భక్తి శ్రద్దలతో భజన కార్యక్రమలతో తీసుకువచ్చారు. ఈఊరేగింపులో మాజీ మంత్రి,మాజీ రాజ్యసభ సభ్యులు తూళ్ల దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యుల ,విజయేందర్‌గౌడ్,వినేయేందర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్ కౌన్సిలర్లు బాకీ విలాస్, నాయకులు మధుమోహన్‌గుప్త, రాజు, అశోక్,శ్రీనివాస్‌నాయక్, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవ కార్యక్రమాల్లో యువత ముందుండాలి

## - ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బోడ వంశీ - భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంలో రక్తదానం శిబిరం



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 22): స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ఆపద, విపత్తు సమయాల్లో ప్రజలను ఆదుకోవడంలో యువత ముందుండాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బోడ వంశీ పిలువునిచ్చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో పాష నరహరి స్మారక కేంద్రంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలువులో భాగంగా రంగారెడ్డి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవుల 93వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు మన దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృాఎణప్రాయంగా అర్పించిన యువకిషోరాలని కొనియాడారు. నేటి యువతకు భగత్ సింగ్ ఆయన సహచరుల జీవితం నిరంతరం స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు.నేటి సమాజంలో యువత పెడదారిన పడుతున్న వాళ్ళందరినీ మంచి మార్గంలో పెట్టడానికి, సమాజం కోసం పని చేయడానికి ప్రోత్సహించడం కోసం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. అనంతరం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న రక్తదానం అందరి దృాఎష్టిని ఆకర్షిస్తుందని ఈ ప్రయత్నం మంచిదని దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. వివిధ సాంస్కృాఎతిక సేవా కార్యక్రమాలు, క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ చేస్తున్న మంచి పనులనీ గుర్తు చేశారు.ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు బి శంకర్, పి జగన్ లు మాట్లాడుతూ అడిగిన వెంటనే రక్తదానం చేసిన దాతలందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మందికి సాయం చేసే నెటి యువత భగత్ సింగ్ , రాజ్ గురు,సుఖదేవుల మార్గంలో నడవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య,చెనమోని రాఘువేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్, జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఏర్పుల తరంగ్, డీవైఎఫ్ఐ నాయకులు మహేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దెల శ్రీకాంత్, బోడ వంశీ, వేణు,వినయ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

## కేసు నమోదు చేసిన పోలీసులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మార్చి 22): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి సమీపంలో తెల్లవారు జామున అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరును పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 21 తేది నాడు బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఇర్విన్ వైపు నుండి అనుమానస్పదంగా వచ్చిన ట్రాక్టర్‌ను తనిఖీ చేయగా ట్రాక్టర్ ట్రాలీలో ఇసుకను గుర్తించి,అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు ప్రభుత్వ అనుమతి లేకుంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి, డ్రైవర్ నేనావత్ కిషన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి వివరించారు.

# చల్లా నరసింహారెడ్డికి భారీ సత్కారం



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 22): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన నేపథ్యంలో ఏ పీ ఆర్ ఆర్ గార్డెన్ లో చప్పిడి సుభాన్ రెడ్డి బంగారు సత్యనారాయణ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. అనంతరం ఆహ్వానితులకు కృతజ్ఞతలు చల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ సర్పంచ్ భాగ్యనగర్ బ్యాంకు సొసైటీ చైర్మన్ చప్పిడి సుభాన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బంగారు సత్యనారాయణ, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కీసర యాదిరెడ్డి, విజయ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆర్ కృష్ణారెడ్డి, రాజు యాదవ్, బిక్షపతి రెడ్డి, 200 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు, భారీ ఎత్తున పాల్గొని ఘన సన్మానం చేశారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత...



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 22)ః మణికొండ మున్సిపల్ నెక్నాంపూర్‌లో ఉన్న శ్రీ గణపతి దేవాలయం సంబంధించినటువంటి భూమిలో అక్రమంగా భూమిని కబ్జా చేసి ప్రహరీ గొడలు నిర్మించడంతో రెవిన్యూ శాఖ అధికారులు రంగారెడ్డి జిల్లా సహయ కమిషనర్ శేకర్, పర్యవేక్షకులు సీమోహన్ కార్యనిర్వహణధికాని అరుణకుమారి, వివిధ ఆలయాల దేవాదాయ శాఖ మండల రెవెన్యూ అధికారిణి హరిత మరియు సిబ్బందితో కలిసి కూల్చివేతలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ కట్టడాలను నిర్మిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

# అంగన్వాడి కేంద్రం చింతలకుంటలో పోషణా పక్షం



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 22): చింతల్ కుంట అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణా కార్యక్రమం నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని 12వ డివిజన్ చింతల్ కుంట అంగన్వాడి కేంద్రంలో మార్చి 9 నుండి 23 వరకు 17 రోజులపాటు పోషణ పక్షం కార్యక్రమాలు కొనసాగుతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞాన కుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏ ఐ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం జ్ఞాన కుమారి మాట్లాడుతూ.... గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. కిశోరబాలికలలో రక్తహీనత లేకుండా ఉండడానికి తల్లులకు బాలికలకు క్లుప్తంగా ఆమె వివరించారు. ఆకుకూరలు పాలు పండ్లు చిరుధాన్యాలు పిల్లల పెరుగుదలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సి హెచ్ సుకన్య కుమారి, ఆయా మంజుల, ఆశా వర్కర్లు సుజాత వసంత సునీత కమిటీ సభ్యులు లక్ష్మి రాణి ఉష తదితరులు పాల్గొన్నారు.

# నేదునూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పొలమోని లక్ష్మణ్ ముదిరాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 22): మండల పరిధిలోని నేదునూరు గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ప్రకటించారు. శుక్రవారం ఎన్నికల అధికారి వెంకటేష్ 9 మంది డైరెక్టర్లతో నూతన కమిటిని ప్రకటించారు. అధ్యక్షులుగా పొలమోని లక్ష్మణ్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు పిట్టల రాములు ముదిరాజ్, కార్యదర్శి పొలమోని పాండు ముదిరాజ్‌లను ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా పొలమోని శ్రీశైలం ముదిరాజ్, పొలమోని యాదయ్య ముదిరాజ్, పొలమోని నరహరి ముదిరాజ్, మల్దేవి లక్ష్మణ్ ముదిరాజ్, నీరటి వెంకటేష్ ముదిరాజ్, నల్లి జగన్‌లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి కోర్ కమిటి సమావేశం..



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 22)ః మనికొండ మున్సిపల్‌లోని బిజెపి కోర్ కమిటి సమావేశం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా హైదరాబాద్ సెంట్రల్ ఇంచార్జి టి. అంజన్‌కుమార్ పాల్గొని ప్రారంభించారు. సమావేశంలో బిజెపి మున్సిపల్ కమిటీలు, బూత్ కమిటీలు, బూత్ వారీగా లాబార్తి సంపర్క్ అభియాన్ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిజెపి ఇంచార్జిలుగా వై. శ్రీధర్, మరియు జోగి రవి. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కె.నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్ సి మోర్చా నాయకులు పి.సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, వందన, శ్వేత, కో అప్షన్ మెంబర్ సిద్దప్ప, లక్ష్మీ, జిల్లా నాయకులు ఎమ్.రాఘవరెడ్డి, సిహెచ్. ఇందిరా, మణికొండ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కె.నర్సయ్య చారి, కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల ఈవీఎంలు భద్రపర్చేందుకు

# ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం
- మేరినాట్ స్కూల్‌లో స్ట్రాంగ్ రూం ఏర్పాటుకు పరిశీలన


పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి22): పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని వికారాబాద్ నియోజకవర్గానికి కేటాయించిన ఈవిఎంలను భద్రపర్చుటకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ రాహల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ఆయన వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ మరియు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు జిల్లా నందు మేరి నాట్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు.కేంద్రంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని,పిచ్చి మొక్కలు తొలగించి, పరిశుభ్రంగా ఉంచాలని, మరమ్మత్తులు చేపట్టాలని, విద్యుత్, త్రాగునీరు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, తహసిల్దారు లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

- పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేస్తాం
- తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 22): పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గెలుపు లక్ష్యంతో పనిచేస్తా తాండూర్ శాసనసభ్యులు భుయాని మనోహర్ రెడ్డి ఆదేశాల అనుసారంగా కాంగ్రెస్ యూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా పాలన ఎమ్మెల్యే క్యాంపు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదేశాల అనుసారంగా మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జగదీష్ ఆధ్వర్యంలో పాలకవర్గాన్ని పూర్తిగా సంపూర్ణంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తాండూరు మండల పార్టీ అధ్యక్షులు ధన్యనామా ఆధ్వర్యంలో నిర్వహించి కంపెనీ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు జన్ని నాగప్ప మాట్లాడుతూ... తాండూరు మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కోటబాస్పల్లి ఇంద్ర,టి.భరత్ కిషోర్, జె హరికృష్ణ,కె సాయిలు,గోవర్ధన్ గౌడ్ లకు అవకాశం కల్పించారు. అలాగే వీరితో పాటు మరికొందరికి జనరల్ సెక్రెటరీ లు సభ్యులుగా ఎన్నుకొని నియామక పత్రం అందించడం జరిగిందని తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తాండూరు మండలం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా యువజన కాంగ్రెస్ పనిచేయాలని సూచించారు. అలాగే ప్రతి పక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా తిప్పికోట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పురుషోత్తం, రాజశేఖర్, పలు గ్రామాల యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాతకు ఘనంగా సన్మానించిన యాలాల కాంగ్రెస్ శ్రేణులు


చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న నాయకులు

యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 22): తాండూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాతకు రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా నియమించడం పట్ల యాలాల మండల కాంగ్రెస్ శ్రేణులు మొదటి సరిగా తాండూరు వచ్చినదుకు ఆమెను ఘనంగా సన్మానించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాలాల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అయ్యాగాళ్ళ భీమయ్య, నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్,రమేష్ దేవగారి,ఎంపీటిసి దేవగారి రాములు,పెండ్యాల ప్రభాకర్ తదితరులు కలిసి ఘనంగా సత్కరించారు.

అదేవిదంగా ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కల్వ సుజాత కి దక్కడం పట్ల వారు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ జిల్లా,రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అనంతరం రాష్ట్ర స్థాయి మహిళా కాంగ్రెస్ విభాగంలో పదవుల్లో,పీసీసీ అధికార ప్రతినిధిగా కొనసాగారని గుర్తు చేశారు.తెలంగాణ ప్రభుత్వం ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కల్వ సుజాతకి కేటాయించడం సంతోషకరమని అన్నారు.

# చెరువులో మహిళ మృతదేహం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 22): మండల కేంద్రం లోని పెద్ద చెరువులో మహిళ మృతి దేహం లభ్యమైంది. ఈ సంఘటనకు సంబదించిన ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. దౌల్తాబాద్ మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ లోని తిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన గొల్ల ఆశమ్మ (45) దౌల్తాబాద్ పెద్దచేరువులో శుక్రవారం రోజున మధ్యాహ్నాం శవమై తేలింది. ఆమె చిన్న వయసులోనే భర్తను కోల్పోవడంతో మానసిక స్థితి బాగోలేక బుధవారం ఇంటి నుండి వెళ్ళింది. శుక్రవారం దౌల్తాబాద్ పెద్ద చెరువులో అనుమానాస్పదంగా చెరువులో మృతదేహం దొరకడంతో పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు తల్లి ఇచ్చిన పిటిషన్ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నీటిని పొదుపుగా వాడి

# భవిష్యత్ తరాలకు అందించాలి

- మండల వైద్యాధికారి మాధురి
- కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్


సమావేశంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 22): నీటిని పొదుపుగా వాడి భవిష్యత్ తరాలకు అందించాలని మండల వైద్యాధికారి మాధురి కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ అన్నారు శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో కలిసి ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నీటినీ వృధాగా వాడకుండా అవసరం మేరకే వాడుకునేందుకు ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వరూప రాణి, సూపర్వైజర్స్ విజయలక్ష్మి, యాదమ్మ, ఏఎన్ఎం జంగమ్మ, ఆశకార్యకర్తలు సునీత, లావణ్య, స్వరూప, విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

★ ఆర్డిఓ వాసుచంద్ర



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 22): పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులను కల్పించాలని ఆర్డిఓ వాసుచంద్ర ఆదేశించారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాగునీరు, విద్యుత్, మరుగు దొడ్లు తదితర వాటిని ఏర్పాటు చేసి ఓటర్లకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీధర్, సీనియర్ అసిస్టెంట్ సీనప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగద్గురు రేణుకచార్యుల జయంతోత్సవ కార్యక్రమం


పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు మఠం రాజశేఖర్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 22): వీరశైవ మత స్థాపకుడు సద్గురు శ్రీ రేణుక చార్యుల జయంతోత్సవ కార్యక్రమం చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో ఓంకారేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు మఠం రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుడు మఠం రాజశేఖర్ మాట్లాడుతూ.. వీరశైవ మత స్థాపనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ

## డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 22) : ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 15 వ వార్డు హైదర్ షాకోట్ పాత గ్రామంలో యాదవ్ భవన్ వీధిలో మోటర్ చెడిపోవడంతో ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో సొంత నిధులతో కొత్త మోటర్‌ను డిప్యూటీ మేయర్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా పూలపల్లి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 22) : భారతీయ జనతా పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు చిక్కిరి భిక్షపతి యాదవ్ అధ్యక్షతన మున్సిపాలిటీ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, నార్సింగి మున్సిపాలిటీ ఇంచార్జ్ నందకిషోర్ గుప్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ బలోపేతానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మెండే నాగేష్, కోకుంట్ల ప్రభాకర్, రావులకోళ్లు బాబురావు, నెల్లిపల్లి బుచ్చిరెడ్డి, ఆర్.ఆదిత్యరెడ్డి, గోవిందిగారి శివరాజ్, డాకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లతా ప్రేమ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నవీన్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్‌పై అవిశ్వాస తీర్మానంలో గెలిచిన కాబోయే మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్‌కు హిమగిరినగర్ కాలనీ యువ నాయకుడు నవీన్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. లతా ప్రేమ్‌గౌడ్ కార్పోరేషన్ మేయర్ కాబోతుండటంతో తమ హిమగిరినగర్ కాలనీ యువకులం అందరూ కలిసి తరపున ఆరె మైసమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించామన్నారు. లతా ప్రేమ్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్పోరేషన్ మరింత అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు.

# ఐఎన్‌టీఎస్‌ఓ లెవల్-2 పరీక్షలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు




గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 22) : ఐఎన్‌టీఎస్‌ఓ లెవల్ – 2 పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటారు. పెద్ద పెద్ద బహుమతులు సాధించారు. 70 మందికి గోల్డ్‌మెడల్స్, 22 మందికి కన్‌సోలేషన్ ప్రైజులు, 221 మంది మెరిట్ సర్టిఫికేట్లు సాధించుకున్నారు. బహుమతులను సాధించిన విద్యార్థులను పాఠశాల అసెంబ్లీలో ప్రిన్సిపల్ అనీస్ సుల్తానా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డీన్ సుగుణాకర్, కో ఆర్డినేటర్ రాజ్ కుమార్, డీన్ వంశీధర్‌రెడ్డి, ఇంచార్జ్ సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల కోసం పోరాడుతా

## మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో మేయర్‌గా తాను పని చేసిన నాలుగు సంవత్సరాలు ప్రజల నుంచి విశేష సహకారం లభించిందని మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఇకపై ప్రజల్లో ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానన్నారు. అన్ని సమస్యలను పరిష్కరించేలా క్రియాశీలంగా పని చేస్తానని వివరించారు. కార్పోరేషన్ ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటానని వెల్లడించారు. ప్రజలకు ఇక మీదట కూడా అందుబాటులో ఉంటానని వెల్లడించారు.

# ఘనంగా సహకార సంఘం సర్వసభ్య సమావేశం




గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 22) : రంగారెడ్డి జిల్లా సహకార మార్కెటింగ్ సరస్వసభ్య సమావేశం రాజేంద్రనగర్‌లోని ఐసీఎంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సహకార సంఘం డీసీసీబీ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ ఎమ్మెల్యే, మాజీ డీసీసీబీ చైర్మెన్ మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీసీసీబీ చైర్మెన్‌గా తాను మూడు సంవత్సరాలు కష్టపడి పని చేసేందుకే ప్రజలు, రైతులు పాలకవర్గం సభ్యులు తనను ఎమ్మెల్యేగా గెలిపించారు. అందరికీ తాను రుణపడి ఉంటానన్నారు. జిల్లా స్థాయిలో మంచిగా అనుకూలమైన స్థలంలో డీఎస్ఎంఎస్, డీసీసీబీ భవనం నిర్మించేందుకు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి నిర్మాణం చపట్టేందుకు అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారుర. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ కృష్ణారెడ్డి, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, సతీష్, మధుకర్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, హైదర్ షాకోట్ పీఏసీఎస్ చైర్మెన్ రాందాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మమే దేశానికి శ్రీరామరక్ష

## భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్





బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 22): హిందూ ధర్మమే దేశానికి శ్రీరామరక్ష అని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శ్రీ హరి హర క్షేత్రం బై రామల్ గూడా, అయ్యప్ప స్వామి 13వ వార్షికోత్సవంలో జగద్గురువు శ్రీ విద్యారణ్య భారతి ఆశీస్సులు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడారు.... హిందూ ధర్మం వల్లనే దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని అయోధ్యలో రామ మందిర నిర్మాణం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ బంధువుల కలసాకారం అయిందని అన్నారు. తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజుల్లుతున్న శ్రీ హరి హర క్షేత్ర వార్షికోత్సవంలో పాల్గొనడం అదృష్టం అని అన్నారు. శ్రీహరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి కమిటి సభ్యులు కలిసి ఘనంగా వచ్చిన్న అతిధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు బి జె పి అభ్యర్థి కొండ విశ్వేశ్వర రెడ్డి, కార్పొరేటర్లు, ఆలయ వ్యవస్థాపకులు, వంగా మధుసూదన రెడ్డి, అశోక్ గౌడ్, బిజెపి కార్యకర్తలు  తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్22):జల్ పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్ బుడమల యాదగిరి,జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్. శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు, ప్రధాన రహదారి,జామ మస్జిద్ సమీపంలో 40 లక్షల రూపాయలు హెచ్ఎండిఏ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీని అధ్వానంగా మార్చారని,ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జల్ పల్లి మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించామని,రానున్న రోజులలో మరింత అభివృద్ధి పనులు జరుగుతాయని, కాంగ్రెస్ తోనే జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో యంజల సుదర్శన్,చింతకింది నవీన్ గౌడ్, కే వెంకటేష్, వై నరసింహ పాల్గొన్నారు.

# బీజేపీ తుర్కయంజాలు మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా ఉపాధ్యాక్షులుగా ధార వెంకటేష్ నియామకం



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 22): పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎస్సీ మోర్చా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ బోసుపల్లి ప్రతాప్ పిలువునిచ్చారు. రాగన్నగూడ నీలం సంజీవరెడ్డి నగర్ కాలనీకి చెందిన ధార వెంకటేష్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని వెంకటేష్ కి బోసుపల్లి ప్రతాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ, మోడీ మేనియా కొనసాగుతోందని, మరోసారి అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ అభ్యర్థుల గెలువు కోసం కార్యకర్తలు కృాఎషి చేయాలని సూచించారు. ధార వెంకటేష్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు తూళ్ళ నరసింహ గౌడ్ కు, రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ల రమేష్ కి, యువమోర్చా రంగారెడ్డి జిల్లా  ఉపాధ్యక్షులు మల్లెల ప్రేమ్ సాయికి కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్రకమంలో పల్స శ్రవణ్, వసంత, లక్ష్మి, దాసు, సంజీవ రెడ్డి, బాబు, మల్లెల రమేష్, కుంభం శివ, రాజ్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం వృధా...

● నిరుపయోగంగా ఐకెపి నర్సరీ ● పట్టించుకోని సంబంధిత అధికారులు





ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 22)ః మండల కేంద్రంలో ఐకెపి కూరగాయల నర్సరీ ని మండల సమాఖ్య నిధులతో నిర్మించి వదిలేశారు.ఈ నర్సరీ ని రెండు సంవత్సరాల క్రితం సుమారు 5 లక్షల మండల సమాఖ్య నిధులతో ఏర్పాటు చేశారు.కానీ దానిని వాడుకలోకి తీసుకు రాకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం,ప్రజాధనం వృధాగా మారింది.ఇలా జరగడానికి కారణం ఐకెపి అధికారుల నిర్లక్ష్యమే కారణమని మండల ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం మహిళలు అభివృద్ధి చెందాలని మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ ఐకెపి ఎపిఎం, సీసీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆదిలోనే నీరుగారుస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి .మహిళల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులతో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని తమ కుటుంబాల అభివృద్ధి పొందేందుకు ఒక్కో యూనిట్ కు 8 లక్షల నిధులుమంజూరు కాగా అధికారుల నిర్లక్ష్యంతో ఒక్క యూనిట్ కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**సీసీల ఇష్టారాజ్యం..**

మండల పరిధిలో ని 32 గ్రామపంచాయతీలకు 9 మంది ఐకెపి సిసి లుగా పనిచేస్తున్నారు. వీరు స్థానికులు కావడంతో వారికి కేటాయించిన గ్రామపంచాయతీల వైపు మళ్లీ చూడడం లేదని, కనీసం నెలకు ఒకసారి మహిళా సంఘాల సభ్యులతో గ్రామసభ ఏర్పాటు చేయాలి కానీ,ఏ గ్రామపంచాయతీలో కూడా ఏర్పాటు చేయడం లేదని విమర్శలు వ్యక్తం మవుతున్నాయి. మహిళలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పై అవగాహన కల్పించడంలేదని సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంను విజయ వంతం చేయాలి

● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి రూరల్, మేజర్న్యూస్ (మార్చి 22)ః బిఅర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని కొప్పుల మహేష్ రెడ్డితెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీనీ గొప్ప మెజారిటీతో గెలిపించాలని దీని కోసమే బి ఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమవేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.

## బజాజ్ గ్రూప్ భారతీయుల సిఎస్ఆర్ కార్యక్రమాలకై 5,000 కోట్లు

హైదరాబాద్, మేజర్ న్యూస్ : బజాజ్ గ్రూప్ రూ. 5 సంవత్సరాలలో సామాజిక ప్రభావ కార్యక్రమాలకు 5,000 కోట్లు, నైపుణ్యాభివృఎద్ధిపై దృఎష్టి సారించి, 'బజాజ్ బియాండ్' కింద గ్రూప్ యొక్క అన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత, స్వచ్ఛంద కార్యక్రమాలకు కొత్త గుర్తింపు. ఇది 2 కోట్ల మంది రేపటి యువతకు ప్రయోజనం చేకూరుస్తుంది. భారతదేశ వృఎద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ ద్వారా అందిస్తున్న ఉపాధి, వ్యవస్థాపక అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.సామాజిక బాధ్యత బజాజ్ కుటుంబం యొక్క వ్యాపారాలు, తరతరాలుగా దాని దాతృఎత్వ ప్రయత్నాలలో లోతుగా ముడిపడి ఉంది. గత 10 సంవత్సరాలలో, బజాజ్ గ్రూప్ కార్యక్రమాలకు 4,000 కోట్లు ఎక్కువగా నైపుణ్యం, విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, నీటి సంరక్షణ, అనేక ఇతర అభివృఎద్ధి రంగాలపై దృఎష్టి సారించాయి.బజాజ్ గ్రూప్ యొక్క మానవతా ప్రయత్నాలు అనేక సంస్థల ద్వారా అందించబడతాయి.

జమ్నాలాల్ బజాజ్ ఫౌండేషన్, జంకీదేవి బజాజ్ గ్రామ వికాస్ సంస్థ, కమల్నయన్ బజాజ్ హాస్పిటల్, ఇతరులతో సహా, సంఘాలను ఉద్ధరించడానికి సాధికారత కోసం అవిశ్రాంతంగా పనిచేశాయి. భారతీయులందరి కోసం అభివృఎద్ధి చెందుతున్న మరియు సమగ్ర భవిష్యత్తును రూపొందించడానికి గ్రూప్ దృఎఢంగా కట్టుబడి ఉంది. 2023లో ప్రారంభించబడిన బజాజ్ ఇంజినీరింగ్ స్కిల్స్ ట్రైనింగ్ (బెస్ట్) ప్రోగ్రామ్, ఇండస్ట్రీ 4.0కి సంబంధించిన తాజా సాంకేతికతలలో ఇంజనీరింగ్, డిప్లొమా గ్రాడ్యుయేట్ల నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం పూణేలో 120 మంది విద్యార్థులను చేర్చుకున్న దాని ప్రధాన కేంద్రాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఇది ఇప్పుడు భారతదేశం అంతటా 15 కేంద్రాలను స్థాపించే ప్రణాళికతో స్కేల్ చేస్తోంది. 140 పట్టణాలలో ఉనికితో, సిపిబిఎఫ్ ఐ కార్యక్రమం భారతదేశం అంతటా 53,000 మంది తాజా గ్రాడ్యుయేట్లకు శిక్షణనిచ్చింది, ప్రయోజనం పొందింది.బజాజ్ వాటర్ కన్జర్వేషన్ ప్రాజెక్ట్, నీటి వనరులను 2015లో ఔరంగాబాద్ జిల్లాలోని 161 గ్రామాల మీదుగా ప్రారంభించబడింది. హమారా సప్నా, 2012లో ప్రారంభించబడిన జమ్నాలాల్ బజాజ్ ట్రస్ట్ చొరవ, విద్య, వ్యవస్థాపకత ద్వారా ముంబైలోని మురికివాడలలో నివసిస్తున్న అట్టడుగు మహిళల జీవితాలను మార్చడానికి ప్రయత్నిస్తుంది. రెగ్యులర్ డెవలప్మెంట్ యాక్టివిటీస్లో కమ్యూనికేషన్, కంప్యూటర్ స్కిల్స్, చట్టపరమైన, సామాజిక పరిజ్ఞానం, ఫైనాన్స్ మేనేజ్మెంట్, వ్యక్తిత్వ మెరుగుదల, ఆరోగ్యం, పరిశుభ్రత, యోగా ఉంటాయి.

# 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలకు తరలిరండి

### 8ఈనెల 25 ,26, 27 తేదీలలో ఘనంగా నిర్వహణ 8వందమంది సాధు మహాత్ములతో వేదాంత జ్ఞాన ప్రబోధం 8 హైదరాబాదు జిల్లా ఆర్యవైశ్య మహాసభ నేతల వెల్లడి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు ఈనెల 25, 26, 27 తేదీలలో 100 మంది సాధు మహాత్ములతో నిర్వహిస్తున్నామని హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు స్వరాభి లక్ష్మణ్ గుప్తా, చైర్మన్ రెడ్డి శెట్టి చంద్రశేఖర రావు, కన్వీనర్ కాశెట్టి పాండు గుప్త లు వెల్లడించారు. ఈ జ్ఞాన సభలను జిల్లా ఆర్యవైశ్య మహాసభ, శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగాల ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ట్రస్ట్, శ్రీ మలయాళ స్వామి భక్త బృఎందం ల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని బాలాపూర్, ఆర్ సి ఐ రోడ్డులో మంచి స్కూల్ ప్రక్కన, ఎస్ పి ఆర్ శ్రీ లక్ష్మి కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం శ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణానందగిరి స్వాములు, పూజ శ్రీ అసంఘానందగిరి స్వాముల తో కలిసి బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో వారు మాట్లాడారు. 1926 నుంచి జరుగుతున్న ఈ వేదాంత జ్ఞాన సభలు ఉమ్మడి రాష్ట్రంలో 32 ,76వ జ్ఞాన సభలు జరిగాయని తెలిపారు. నూతన తెలంగాణ రాష్ట్రంలో 98వ శ్రీ సనాతన వేదాంత ధ్యాన సభలు తమ ఆధ్వర్యంలో జరగడం గర్వకారణంగా ఉందని అన్నారు. 100 మంది సాధు మహాత్ములు కర్ణాటక, మహారాష్ట్ర, హరిద్వార్, రిషికేష్ ,ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల నుంచి తరలివచ్చి మూడు రోజులపాటు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఉదయం యజ్ఞాలు, మధ్యాహ్నం ఉపన్యాసం, సాయంత్రం ఉపన్యాసాలు యజ్ఞ పర్యవేక్షకులు మురుకుంట్ల రాజేశ్వర శర్మ నిర్వాహణలో జరగనున్నవని తెలిపారు. కార్యక్రమ రెండో రోజు ఉదయం ప్రత్యేకంగా స్త్రీల సభ ఉంటుందని చెప్పారు. ఇందులో మాతాజీలు, పీఠాధిపతుల ఉపన్యాసం ఉంటుందని వెల్లడించారు. బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శుద్ర వర్ణాల వారు పాల్గొన వచ్చునని తెలిపారు. వచ్చిన భక్తులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ జ్ఞాన సభలలో పాల్గొని జీవితాలను ఆనంద సుఖమయం చేసుకోవాలని, జ్ఞానము లేకుంటే మనుషులు పశువులతో సమా నమని వివరించారు. మహాత్ముల ద్వారా మనుషులు వేదాంత జ్ఞానం విని చరితార్థులు కావాలని చెప్పారు. ఈ సందర్భంగా వేదాంత జ్ఞాన సభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సభలకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలువునిచ్చారు. ఈ సమావేశంలో యజ్ఞ పర్యవేక్షకులు మురుకుంట్ల రాజేశ్వర శర్మ , కోఆర్డినేటర్స్ అల్లాడి నాగభూషణం, వ్యాడం దయాకర్ గుప్తా, మీడియా కమిటీ చైర్మన్ కే వెంకటేష్, మేరు కటకం శివకుమార్, ఒక్కళ్ళ సత్యం గుప్తా, చింతల్ గాడ్ శ్రీరామ్ గుప్తా, తాడేపల్లి వెంకటేశం గుప్తా, నాగమల్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళనం బ్రోచర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృఎతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా కవి అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి శ్రీ కత్తిమండ ప్రతాప్ గారి సారథ్యంలో ఏప్రిల్ 7 న అమలాపురంలో జరగనున్న కోనసీమ కవితోత్సవం ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళనం బ్రోచర్ ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో శ్రీశ్రీ కళావేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలను కోనియాడుతూ తెలుగు సాహిత్యం పట్ల ఎంతో అభిమానంతో నిరంతర సాహితీ సేవలు చేస్తూ ఎవరివద్ద నుండి రూపాయి రుసుము తీసుకోకుండా ఇంతటి బృఎహత్తర సాహిత్య కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తూ ఎందరో నూతన కవులను ప్రోత్సహిస్తూ అక్షర సేద్యం చేస్తున్న శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ శ్రీ కత్తిమండ ప్రతాప్ సేవలను ప్రశంసించారు. అదే విధంగా ఈ కార్యక్రమాల నిర్వహణలో ఎంతో ఉత్సాంగా పనిచేస్తున్న శ్రీశ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్ కుమార్ ను ప్రత్యేకంగా ఆయన అభినందించారు.

## ఆది జాతి పరిరక్షణ సమితి నూతన కమిటీ ప్రకటన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :

విశ్వజన కళామండలి కి అనుబంధంగా ఏర్పాటు చేసిన ఆది జాతి పరిరక్షణ సమితి నూతన సభ్యులను డాక్టర్ మాస్టర్ జి ప్రకటించారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్వజన కళామండలి సభ్యులతో కలిసి వారు మాట్లాడుతూ... మార్చి 15న కాన్సీరామ్ జయంతి నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు గల 30 రోజులని ప్రతి సంవత్సరం విశ్వజన కళామండలి వారు మూలవాసుల మాతాపిత మాసోత్సవంగా జరుపుతుందని తెలిపారు. ఈ ఉత్సవాలలో కళామండలికి తోడ్పాటు అందించే విధంగా తాము ఆది జాతి పరిరక్షణ సమితిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళామండలికి అనుబంధంగా పనిచేస్తున్న వివిధ విభాగ సంస్థలను వెల్లడించారు. తాము ఆది జాతి సమాజాన్ని చైతన్య పరిచేందుకు ట్రూ ఇండియన్ టీవీ ఛానల్ ను సైతం నిర్వహిస్తున్నామని చెప్పారు. నూతన కమిటీ సభ్యులుగా సంధ్య పోగు రాజశేఖర్, తాండూరు దేవేందర్, మేడి శ్రీనివాస్, రెడెల్లి సత్యనారాయణ, మస్కా గణేష్, చిటూరి రాజ్ కుమార్, సంగేరి మురళీకృఎష్ణ ,తుంకుంట్ల శ్రీనివాస్, పంబాలపల్లి శాంత ,చిటూరి యాదమ్మ, బాపనపల్లి మహేందర్, మునుగోటి యాదయ్య, ముతాపురం నరేష్, దాసరి వినయ్ రాజు ,జీవన్ లను ప్రకటించారు. ఈ సమావేశంలో తలకుక్కల రాజు ,అమృఎత్ కుమార్, పూల గాజుల జంగయ్య ముదిరాజ్, సంధ్య పోగు రాజశేఖర్, సంగటి ప్రసాద్, నలిగంటి శరత్, జాజుల కుమార్ ,పో నరసింహరాజు ,బాపనపల్లి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ చేవెళ్ల లోక్సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి చేతుల మీదుగా..

# కొండేటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం కుమారుడు డాక్టర్ ప్రమోద్ నూతనంగా నిర్మించిన 'కొండేటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్'ను భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిం చాలన్నారు. ఈ హాస్పిటల్ ఈ చుట్టు ప్రక్కల ప్రాంతాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్లు యాదగిరి రెడ్డి, రాజమోని రాజు, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో సజావుగా జరిగేందుకు

# నోడల్ అధికారులు సహకరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి22)ః జిల్లాలో జరిగే పార్లమెంటు ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యతతో పని చేయాలనీ, వారికీ సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (ఎ ఆర్ ఓ ) రాహుల్ శర్మ నోడల్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్ నందు వికారాబాద్ నియోజకవర్గం(55) కు సంబంధించిన ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న తప్పిదానికి తావివ్వకుండా వంద శాతం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, మ్యాన్ పవర్, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని , ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌ఎస్టి ,ఎఫ్ ఎస్ టి బృందాలను పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల నిర్వహణ చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లోపల సిసి కెమెరాల ఏర్పాటు వందశాతం చేయాలని, అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, మౌళిక సదుపాయాల పరంగా, భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి కార్యాచరణ చేయాలన్నారు. సువిధ యాప్ ద్వారా అనుమతులు జారిచేయాలని, రవాణా కార్యాచరణ పకడ్బందీగా చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఆయా సెగ్మెంట్ల పరిధిలోను, రిషిప్షన్ కేంద్రం ఒకేచోట కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. పోలింగ్ స్టేషన్లు, రూట్ మ్యాపు చూసుకోవాలని, బి ఎల్ ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ లో ఓటరు జాబితా సరి చూసుకోవాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు హోం ఓటింగ్ నిమిత్తం ఫారం -12డి లను ఇంటింటికి అందజేయాలన్నారు. పౌరులు ఎవరైనా ఎన్నికలపై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 1950 హెల్ప్ లైన్ 24/7 అందుబాటులో ఉంటుందని అన్నారు. అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా, ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం వంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని ఆదేశించారు. సి. విజిల్ యాప్ - ద్వారా కానీ 1950 టోల్ ఫ్రీ లేదా కంట్రోల్ రూంకు ఫిర్యాదులు వస్తె 15 నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకునే విధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎం సి సి నోడల్ అధికారి, అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ,బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలని, రాజకీయ ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారి చూడాలన్నారు. ఈ సమావేశంలో వికారాబాద్ డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , తహసిల్దార్‌లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నోడల్ అధికారులు,తదితరులు.

# అన్ని దానలా కన్నా రక్తదానం గొప్పది

- యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి
- జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి
- అంబేద్కర్ భవనంలో వికారాబాద్ సబ్‌డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం



రక్తదానం చేస్తున్న వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి22)ః అన్ని దానలా కన్నా రక్తదానం గొప్పదని వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఆదేశాల మేరకు వికారాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణం లోని బీఆర్ అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ రక్తదాన శిభిరంలో వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిల నుండి విద్యార్థులు మరియు యువకులు పాల్గొని విజయవంతం చేశారు. రక్తదాన శిభిరంలో యువకుల నుండి 158 యూనిట్‌ల రక్తాన్ని మెడికల్ అధికారులు సేకరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి రక్తదానం చేశారు. పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది కూడా రక్తదానం చేసి తమ వంతు సమాజసేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... అన్ని దానలా కన్నా రక్తదానం గొప్పదని, మనం చేసే రక్తదానం ఒక కుటుంబంలో సంతోషాన్ని ఇస్తుందన్నారు. కావున యువకులు ఎవరికైనా రక్తం అవసరం అయినా లేదా ఎక్కడైనా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తే రక్తదానం చేసి తమ వంతు సమాజ సేవ చేయాని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,వికారాబాద్ టౌన్ సీఐ ఎ.నాగరాజు,మొమిన్‌పేట్ సీఐ ఆంజనేయులు,ధారూర్ సీఐ రామకృష్ణ. నవాబుపేట, మోమిన్‌పేట్, మర్పల్లి, బంటారం, ధారూర్ ఎస్ఐలు భరత్ భూషన్, అరవింద్,శ్రీధర్ రెడ్డి,శ్రీశైలం, పోలీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఖండువా కప్పుకోనున్న డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

- ఇప్పటికే మున్షీని కలిసిన డిప్యూటీ మేయర్
- బీజేఎంసీలో ఖాళీ అయిన బీఆర్ఎస్
- కాంగ్రెస్ నాయకుల్లో డిప్యూటీ మేయర్ రాకతో అలజడి



మున్షీని కలిసిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి త్వరలోనే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. శుక్రవారం తీన్మార్ మల్లన్నతో కలిసి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 19 వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి నాగుల నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీప దాస్ మున్షిని మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో కార్పోరేషన్ పరిధిలో రాజకీయ వర్గాల్లో అలజడి నెలకొంది. ఇటీవలే అవిశ్వాసం నెగ్గిన ఉత్సాహంలో ఉన్న డిప్యూటీ మేయర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటుండటంతో ఆ జోష్ మరింత పెరిగింది. ఆయనతో పాటు ఆయన అనుచరులు, మరికొంత మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పుకోనున్నారు. ఈ నేపథ్యంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యింది. కాగా ఎంపీ రంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో డిప్యూటీ మేయర్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన గెలుపుకు పూర్తి స్థాయిలో కృషి చేయనున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ నాయకుల్లో అలజడి రేగింది. డిప్యూటీ మేయర్ చేరడంతో వారు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని స్థానికంగా చర్చ జరుగుతుంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 22 )పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అంతా కష్టపడి పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం డిసిసి అధికార ప్రతినిధి ఎంపీటీసీల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్లు మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రం కేశవులు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాస గృహంలో కలిసి పూల బోకేను అందజేశారు. ఆమనగల్లు, కడ్తాల మండలాలలో పలు సమస్యల పరిష్కారానికి సీఎంకు వివరించగా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అంతా కష్టపడి పని చేయాలని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి సూచించినట్లు శ్రీనివాస్ రెడ్డి, కేశవులు పేర్కొన్నారు. పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపినట్లు వారు అన్నారు.

### మున్సిపల్ కౌన్సిలర్‌కు

## మైనారిటీ నాయకుల సన్మానం



కౌన్సిలర్ శంకర్ నాయక్‌ను సన్మా నిస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 22): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు కౌన్సిలర్ శంకర్‌నాయక్‌ను మైనారిటీ నాయకులు సన్మానించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు శుక్రవారం సాయంత్రం స్థానిక మక్కా మస్జీద్‌లో దీక్ష విరమణ సమయంలో కౌన్సిలర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటితో రోడ్లు

### జర చూడండి సార్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్22): జల్ పల్లి మున్సిపాలిటీ షాహినగర్ బడి మస్జిద్ సమీపంలో మురుగు నీరు రోడ్డుపై పారుతుందని ఆవేదన చెందుతున్నారు స్థానికులు. ఈ సందర్భంగా జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ భారీ మురుగు నీటి సమస్య పై మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ 24 వ వార్డు షాహినగర్ జేజీఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో గత వారం రోజులుగా మురిగినీరు రోడ్డుపై పారుతుందని,అధికారులు మున్సిపల్ సిబ్బంది ఇటువైపు కన్నెత్తి చూడడం లేదంటున్నారు. రంజాన్ మాసంలో ఇలాంటి పరిస్థితులు రావడం ఎంతో బాధాకరమన్నారు. మసీద్ లలో నమాజు చేయాలంటే మురుగు నీటి గుండా ఎలా పోవాలని ప్రశ్నిస్తున్నారు. రోజా లో ఉన్న ముస్లింలకు మురుగు మీరు పెద్ద సమస్యగా మారిందన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రంజాన్ మాసంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.